<u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన తేదీ. 16.08.2024.

<u>“పోలీస్ వెల్ఫేర్ డే” కార్యక్రమంలో “21” ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు</u>

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమల రావు ఐ.పి.ఎస్ గారి ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమందృష్ట్యా ప్రతి శుక్రవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ది.16.08.2024వ తేదీన కమిషనర్ వారి కార్యాలయం నందు "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., నిర్వహించినారు.

ఈ పోలీస్ వెల్ఫేర్ డే నందు పోలీస్ సిబ్బంది నుండి బదిలీలు, సర్వీసుకు సంబంధించిన వివిధ సమస్యల పై వచ్చిన 21 ఫిర్యాదులు గురించి వారితో కమిషనర్ గారు స్వయంగా మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ తెలియజేశారు.